సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
శుక్రవారం 21 మార్చి 2025 , పేజీలు 08
అదిలాబాద్ - మంచిర్యాల

సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

ఓటరు జాబితా రూపకల్పనకు

# సహకరించాలి

....6,7,8 ఫారం 5481 దరఖాస్తులు ... 4559 దరఖాస్తులను పరిష్కరించి ఆన్లైన్లో నమోదు ... 369 తిరస్కరణ, 553 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన .... జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2 లో





# అన్ని రంగాలలో

## మహిళలు అభివృద్ధి సాధించాలి

- నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లు
- పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగపరుచుకోవాలి
- మహిళలే ఆర్థికంగా ఎదగాలి
- జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్

3





# బెల్లంపల్లి పట్టణంలో కంపు కొడుతున్న కాంట్రాక్టర్ బస్తీ

2 లో

- బస్తీలో ఏరులై పారుతున్న కాలువలు -
చెత్తతో పేరుకపోయిన రోడ్లు
- కంపు కొడుతున్న కాలనీ
- పట్టించకోని అధికారులు

ప్రభుత్వ రాయితీ బియ్యం

# పట్టివేత

- ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్

**ఆదిలాబాద్ (ఉట్నూర్)మార్చ్20,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వాహనంలో 20 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం లభ్యమైందని ఉట్నూరు ఎ ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు అక్రమంగా సరుకు రవాణా చేసే ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ అక్రమ రవాణా చేస్తున్న దళారుల పై ఉట్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయబడిందని తెలిపారు కేసు నమోదు అయిన వారిలో నల్లన్న కిష్టయ్య ఉట్నూర్, రేషన్ షాప్ డీలర్ ఠాకూర్ అరుణ్ సింగ్ ఉట్నూర్, డ్రైవర్ ఠాకూర్ ధారా సింగ్ ఉట్నూర్,గ్యాన్ సింగ్ మొదలైన వారు ప్రభుత్వ రాయితీ బియ్యం తక్కువ ధరకే కొని ఎక్కువ ధరలకు అమ్ముతున్న దళారిపై కేసు నమోదు అయిందని తరలిస్తున్న వాహనం (ఏపీ 01 టి 4257) స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద నుండి కొనుగోలు చేస్తూ ఎక్కువ ధరలకు అమ్ముతున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఏ ఎస్ పి హెచ్చరించారు.




# మారుమూల ప్రాంతాల ప్రజలకు నిరంతర త్రాగునీటి సరఫరా

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

వేసవిలో ప్రజలు త్రాగునీటికి ఎలాంటి సమస్యలు ఎదుర్కొనకుండా మారుమూల ప్రాంతాలకు సైతం మిషన్ భగీరథ పథకం ద్వారా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని కుకుడ, నాగులవాయి, కుశ్నపల్లి, బెజ్జూరు, కైరుగూడ గ్రామాలలో మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్ ఈ.ఈ. తో కలిసి పర్యటించి నీటి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తద్వారా నీటి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కుకుడ గ్రామంలో సుమారు 361 కుటుంబాలు, నాగులవాయి గ్రామంలో సుమారు 107 కుటుంబాలు, కుశ్నపల్లి గ్రామంలో సుమారు 258 కుటుంబాలు, బెజ్జూరు గ్రామంలో సుమారు 609 కుటుంబాలు, కైరుగూడ గ్రామంలో సుమారు 112 కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు.



ఆయా గ్రామాలలో మిషన్ భగీరథ త్రాగునీరు అందుబాటులో ఉన్నప్పటికీ గ్రామస్తులు దూరంలో ఉన్న చేతిపంపు, బావుల నుండి నీరు తెచ్చుకుంటున్నారని, సురక్షితమైన మిషన్ భగీరథ నీటిని త్రాగడం వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని, గ్రామాలలో నీటి సమస్య ఉండదని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల బావులు, చేతిపంపులలో నీరు ఇంకిపోయినట్లయితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నం.1800 599 4007 లు సంప్రదించి సమస్య తెలియజేయాలని, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజా పైన ఉక్కుపాదం

## - రెబ్బన సర్కిల్ సీఐ బుద్ధ స్వామి

### సూర్య కథనానికి స్పందన



**తిర్యాణి సూర్య మేజర్ న్యూస్**

'పల్లెల్లో గుప్పుమంటున్న గంజాయి సూర్య కథనానికి" పోలీసులు స్పందించారు. ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఏ ఎస్పీ చిత్తరంజన్, సీఐ బుద్దే స్వామి ఆదేశాల మేరకు తిర్యని లోని నాయకపుగూడ లో మేంద్రపు చిన్నయ్య ఇంట్లో గంజా ఉన్నదన్న సమాచారంతో తిర్యని ఎస్ ఐ శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తో కలిసి రైడ్ చేయగా 875 గ్రాముల గంజాయి ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ బుద్ధే స్వామి మాట్లాడుతూ. గజ్జయిని ఇప్పుడు వచ్చాయి ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని




తెలిపారు. గంజాయి వల్ల ఎన్నో జీవితాలు బలవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి బంగారు లాంటి జీవితాన్ని మట్టి పాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. గంజాయి విక్రయించిన సేవించిన చట్టపరమైన చర్యలు తప్పయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వంశీకృష్ణ పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, కానిస్టేబుల్ శంకర్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు

## బెల్లంపల్లి పట్టణంలో

# కంపు కొడుతున్న కాంట్రాక్టర్ బస్తీ

**బెల్లంపల్లి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డు కాంట్రాక్టర్ బస్తీలో కాలువలు ఏరులై పారుతున్నాయి. చెత్త రోడ్డు మీద పేరుకుపోయి దుర్వాసనకు బస్తి ప్రజలు అల్లాడుతున్నారు. కానీ సంబంధిత మున్సిపల్ అధికారులు కన్నెత్తి కూడా చూడరు, ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరు, ఇక బెల్లంపల్లి మునిసిపల్ కమిషనర్లు ఎంతమంది మారినా కానీ కాంట్రాక్టర్ బస్తి కంపు మాత్రం వదలడం లేదు. నడిరోడ్డు మీద గుంతలు తవ్వి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా గాని దాన్ని సరి చేయలేదు, గుంతలు పూడ్చలేదు, అత్యవసర పరిస్థితిలో కనీసం మూడు చక్రాల ఆటో కూడా బస్తీలోకి రాక గతంలో ఇద్దరి ప్రాణాలు పోయినా కానీ పట్టించుకోని మునిసిపల్ అధికారులు. ఇంటి పన్నులు వసూలు చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ వార్డు పారిశుద్ధ్యం పై లేకపోవడం సోషనీయం. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో ఇంటి పనులు కట్టే ప్రసక్తే లేదని వార్డు ప్రజలు అంటున్నారు. అసలు కాంట్రాక్టర్ బస్తి బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఉందా లేదా ఏదైనా గుట్ట కింది మారుమూల అడవిలో ఉందా అర్థం కావడం లేదు



అని ప్రజలు వాపోతున్నారు.గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న కౌన్సిలర్ కూడా ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు కూడా పట్టించుకోవడం లేదు.ఇంటి పన్నుల కోసం బస్తీలోకి వస్తే అసలు మునిసిపాలిటీకి పన్నులు దేనికోసం కట్టాలి అని నిలదీయడానికి బస్తి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

# బాధిత కుంటుంబాన్ని

### పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల

**మామడ,సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలంలో కమల్ కోట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పత్తిరి ఎరవ్రన్న ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి బాధిత కుటుంబన్ని



పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్ని గోవర్ధన్ రెడ్డి, రావుల ముత్యం రెడ్డి మాజీ సర్పంచ్, గంగాధర్ మాజీ ఎంపీటీసీ, రాందాస్ మాజీ సర్పంచ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## శనిగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, మార్చ్ 20,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఎమ్మెల్యే చెనిగేలా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతు రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలని, అదేవిధంగా చెనిగేల కొనుగోలులో ఎకరాకు 6.29 క్వింటలులే కాకుండా ఎకరాకు 12 క్వింటాలు కొనుగోలు చేయాలని అన్నారు. అదేవిధంగా రైతులు కూడా దళారులకు నమ్మి మోసపోకుండా రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రలోనే అమ్మలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు డా. సంధ్యారాణి,మండల కన్వీనర్ నారాయణ రెడ్డి,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,మాజీ మర్కెట్ కమిటి చైర్మన్ రుక్మాన్ సింగ్,బోథ్ సర్పంచ్ సురేందర్ యాదవ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్,జడ్పీ కొయాప్షన్ మెంబెర్ తహేర్ బిన్ సలాం, మాజీ ఎంపీపీ రాథోడ్ సజాన్, ప్యాక్స్ ఛైర్మెన్ మందుల రమేష్,మాజీ ప్యాక్స్ ఛైర్మెన్ నానక్ సింగ్,వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు వ్యవసాయ శాఖ అధికారులు,బోథ్ మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్కే 7 గనిని సందర్శించిన

### గుర్తింపు సంఘం ఏఐటియూసి నాయకులు

**శ్రీరాంపూర్, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఆర్కే 7 గనిని సందర్శించి అన్ని డిపార్ట్మెంట్ కార్మికులను కలిసి



వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా మాట్లాడుతూ నాసిరకమైన హ్యాండ్ గ్లౌజులు సరఫరా చేస్తున్నారని, లైన్మెన్ కార్మికులకు కీలలు సరిపడా సరఫరా చేయడం లేదని, పాత టబ్ వీల్స్ రిపేరు చేసి పంపించడం వలన టబ్ లు శార్టేజ్ అవుతున్నాయని దీనివల్ల ప్రొడక్షన్ రావడం లేదని పాత టబ్ లను సరిగా క్లీన్ చేయకపోవడం వలన టబ్ ఆవరేజ్ తగ్గుతుందని, షాంప్లింగ్ మజ్దూర్లకు సంబంధించిన పాత రూమ్ ను వెంటనే రిపేరు చేయించాలని, నూతన మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని గని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్చించడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, ఫిట్ కార్యదర్శి మారపల్లి సారయ్య,ట్రేడ్స్ మేన్స్ నాయకులు సురేష్, ఫిట్ సహాయ కార్యదర్శి సామిని సదానందం, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజ్ కుమార్, నాయకులు ఎంబడి తిరుపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద

# పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు

### ,,, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ మార్చ్ 20,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా రేపటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షల ఈనెల 21వ తేదీ నుండి ఏప్రిల్ నాలుగవ తారీకు వరకు 52 సెంటర్లలో 10106 విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలను రాయనున్నారు. ఈ సందర్భంగా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ ( 144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల 200 మీటర్ల వరకు ఎవరు గుమికూడి ఉండకుండా



ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులకు, డీజేలతో, ఊరేగింపులకు, ధర్నాలకు, ప్రచారాలకు అనుమతులు లేవని తెలియజేశారు. పరీక్ష సమయంలో పరిసర ప్రాంతాలలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ దుకాణాలను మూసివేసి ఉంచాలని తెలిపారు. పట్టణంలో విద్యార్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ సిబ్బంది ద్వారా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ప్రశ్న పత్రాలు అందజేయ క్రమంలో సరైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష పూర్తి అయి, తిరిగి జవాబు పత్రాలు వెళ్లే వరకు బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. పట్టణంలో మరియు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ద్వారా నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణంలో పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీసు పెట్రోలింగ్ పార్టీలు గస్తీ నిర్వహిస్తూ ఉంటాయని, లేనిచో డయల్ 100 ను వినియోగించుకోవాలని సూచించారు.

# నేను మీలో ఒక్కడిని

### - హెూటల్లో చాయ్ త్రాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎంఎల్ఏ

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

హంగు ఆర్భాటాలు లేకుండా ఓ సామాన్య వ్యక్తిగా ఖానాపూర్ పట్టణ కేంద్రంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఓ హెూటల్లో గురువారం పేపర్ చదువుతూ చాయ్ త్రాగుతూ కూర్చున్నారు. హెూటల్ కు వచ్చిన ప్రజలతో ముచ్చటిస్తూ వారి బాధలను తెలుసుకున్నారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరి బాధను దూరం చేయడమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సామాన్యుడిలా ఓ హెూటల్లో కూర్చుని ఆలా చాయ్ త్రాగుతూ పేపర్ చదువుతున్నా ఎమ్మెల్యేను చూసిన ప్రజలు పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజా నాయకుడని



చర్చించుకుంటున్నారు. ఎంఎల్ఏ వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్ , తదితరులు ఉన్నారు.

# అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి సాధించాలి

## - జిల్లా కలెక్టర్ అబిలాష అబినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మార్చి 8 మహిళా దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, అధికారులకు సమాఖ్య సభ్యులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు నేడు తమ స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయస్థాయిలో అనేక అవార్డులు లభించాయని, ఇది ఎంతో గర్వకారణమైన విషయమని తెలిపారు. జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టినందుకుగాను డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళా సంఘాలకు అభినందనలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలు మరిన్ని అవార్డులు, ప్రోత్సాహకాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. నిర్మల్ కొయ్య బొమ్మలను భావితరాలకు అందించుటకై కొయ్య బొమ్మల తయారీలో వినియోగించే పొనికి కర్రలను ఉత్పత్తి చేయడానికి సమాఖ్య ఆధ్వర్యంలో పొనికి వనాలు పెంచడం గొప్ప విషయం అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగపరుచుకొని వ్యాపారం, స్వయం ఉపాధి ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా స్వయం సంఘాలు బ్యాంకు లింకేజీ, రుణ వితరణ, తదితర అంశాలలో అగ్రగామిగా ఉందన్నారు. మితిమీరిన ఎరువులు వాడి పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా నేడు ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నామని తెలిపారు. సాంప్రదాయ పంటలు, సాంప్రదాయ ఆహారపు అలవాట్ల వైపు మళ్లే విధంగా మహిళా సమాఖ్య సంఘాలు అడుగులు వేయాలన్నారు. దీనికోసమే జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలను సేకరించి, పరీక్షలు జరిపి మండలాల వారిగా మహిళా సంఘాలకు విత్తనాలను అందజేసి విత్తన నిధులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విత్తన నిధికి సంబంధించి పోస్టర్ ను కలెక్టర్, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. మహిళల తో కలిసి కేక్ ను కోసి మహిళలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు గంగామణి, మహిళ సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో ఆర్టీసి బస్సు డిపో ఇంజనీరింగ్, ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేయాలని సీఎంకు వినతి

**బెల్లంపల్లి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలో ఆర్టీసీ బస్సు డిపో ఇంజనీరింగ్, ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. బుధవారం సాయంత్రం అసెంబ్లీ హాలులో సీఎంను కలిసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కార్కూరి రాంచందర్ మాట్లాడారు. జిల్లాలో వెనుకబడ్డ బెల్లంపల్లి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని సీఎం ను కోరి నట్లు ఆయన తెలిపారు. పట్టణం దిన దునాభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రజల, పేద విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసి బస్సుడిపో, ఇంజనీరింగ్ కళాశాల, ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేయాలని మారుమూల గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ద్వార సీఎం ను కోరినట్లు తెలిపారు. బెల్లంపల్లి పట్టణానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవతో యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ బెల్లంపల్లి లో ఏర్పాటు చేసేందుకు రూ,, 200 కోట్లు మంజూరు చేసిన సీఎంకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలంగా స్పందించినట్లు నాయకులు పేర్కొన్నారు. సీఎం ను కలిసిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, కాంగ్రెస్ నాయకులు కొండ గుర్ల వేదప్రకాష్, దావ రామేష్ బాబు తదితరులు ఉన్నారు.



## అధికారలు ఆద్వర్యంలో గ్రామసభ

### - దుకాణ సమూదాయాలకు వేలం పాట

### - ప్రత్యేకాధికారి దృష్టికి పలు సమస్యలు

**సోన్, మార్చి 20 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో ప్రత్యేక అధికారి రాజమల్లు, గ్రామ కార్యదర్శి భూపాల్ రెడ్డిల అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి రూ. 28 లక్షల నిధులు మంజూరయ్యాయని వీటిని గ్రామంలో అవసరమున్న చోట డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతామని అన్నారు.బస్టాండ్ సమీపంలో గల దుకాణ సముదాయాల భవనాలకు త్వరలోనే బహిరంగవేలం పాట వేస్తామని అన్నారు. అంగన్వాడి భవన నిర్మాణ మరమత్తుల పనులు పూర్తి చేయాలని, గ్రామానికి ఆర్టిసి బస్సు రావడం లేదని, స్మశాన వాటిక వద్ద ముళ్ళపోదలతో చాలా అస్తవ్యస్తంగా ఉందని , మిషన్ భగీరథ నీళు సరిగా రావడం లేదని, ఇలా పలు రకాల సమస్యలను ప్రత్యేక అధికారి దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. వీటికి స్పందించిన ప్రత్యేక అధికారి సమస్యలు త్వరలో ఈ సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని అన్నారు. అంతకుముందు పారిశుద్ధ పనులను, స్మశాన వాటికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంకుల నాగయ్య, శ్రీనివాస్, సాగర్, రెమ్మాయి సాగర్, దిలీప్ మల్లయ్య, చిన్నయ్య, అంగన్వాడీ టీచర్లు కొండ రాజమణి, బండారి రమాదేవి, ఆశా వర్కర్ సుశీల, ఐకెపి వనిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్, మార్చ్ 20,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రములో నాడు కేసిఆర్ హయంలో మంజూరు అయినా 100 పడక గదుల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మాణాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ బోథ్ ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రజలకు తొరలోనే ఆసుపత్రి అందుబాటులో వస్తుంది దీని గురించి రేపు అసెంబ్లీ కూడా ప్రస్తావిస్తాను అని అన్నారు.



## పదవ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### - జిల్లాలో 9410 మంది విద్యార్థులకు 49 పరీక్షా కేంద్రాలు - ఉదయం 8:30 గంటలకే పరీక్షా కేంద్రాలకు అనుమతి - సెల్ ఫోన్లకు అనుమతి లేదు - జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య స్పష్టీకరణ

**బెల్లంపల్లి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్:**

నేటి నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతాయని జిల్లా విద్యాధికారి యాదయ్య తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా గురువారం బెల్లంపల్లి పట్టణంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి పోచయ్యతో కలిసి జిల్లా విద్యాధికారి పరిశీలించి మాట్లాడారు. గంట ముందుగా ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రానికి విద్యార్థులు హాజరు కావాలని కోరారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్ల అనుమతి లేదని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 640 మంది ఇన్విజిలెటర్లు, మూడు టీముల ఫ్లయింగ్ స్క్వాడ్‌తో పాటు 98 మంది చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు పరీక్షల విధుల్లో పాల్గొంటారని డిఈఓ వివరించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఒక ఏ ఎన్ ఎం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్ ఆస్కారం లేకుండా పట్టిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.



## పదోతరగతి పరీక్షలకు అంతా సిద్ధం ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి::ఎం.ఈ.ఓ.

**కాగ జ్ నగర్ సూర్య మేజర్ న్యూస్ :** నేటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ పేర్కొన్నారు.మండలంలో మొత్తం (08) పరీక్షా కేంద్రాలు నిర్ణయించగా(06) పరీక్ష కేంద్రాలను అర్బన్ ఏరియాలో (02) పరీక్ష కేంద్రాలను రూరల్ ఏరియాలో ఏర్పాటు చేసినట్లు మండలంలో ఈ విద్యా సంవత్సరం బాలురు 907 మంది, బాలికలు 748 మంది మొత్తం 1655 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9:30 నుండి 12:30 వరకు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులు అందరూ కూడా ఉదయం 8:30 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయము 9.35 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లో కూడా అనుమతించరని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, విద్యార్థులకు డెస్క్ బెంచీలు, మంచినీరు, విద్యుత్తు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించడం జరిగింది.విద్యార్థులందరూ ఎలాంటి భయాందోళనలు, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.




## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో రుణాలపై అవగాహన

**వాంకిడి మార్చి 20,సూర్య మేజర్ న్యూస్**


మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో గురువారం రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ జాడి కృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధికి బ్యాంకు అందించే రుణాల ప్రాముఖ్యతను వివరించారు.బ్యాంకు ద్వారా గృహ రుణాలు, రైతు నేస్తం రుణాలు, వాహన రుణాలు, వ్యాపార రుణాలు, బంగారంపై రుణాలు లభ్యమవుతున్నాయని ఆయన తెలిపారు. రైతులు, వ్యాపారవేత్తలు, చిన్నతరహా వ్యాపారులు ఈ రుణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదనంగా, బ్యాంకు రుణ విధానాలు, వడ్డీ రేట్లు, మార్జిన్ డబ్బు వంటి అంశాలపై స్పష్టమైన వివరాలు అందించారు. గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కావడమే తమ లక్ష్యమని మేనేజర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట్ హబ్ ప్రాసెసింగ్ ఆఫీసర్ సంధ్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీముఖ్, సీఎస్పీ ప్రతినిధి దుర్గం రాకేష్, రామగిరి రాంబాబు ఖాతాదారులు పాల్గొన్నారు,



# కాంగ్రెస్ ప్రభుత్వంలో కామన్ విద్యకు ఆదరణ కరువాయే

**- విద్యాశాఖ మంత్రి దిక్కు లేక పాయే.**
**- రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులను కేటాయించాలి.**
**- అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సహాయకార్యదర్శి రాజేంద్రప్రసాద్ డిమాండ్**

**బెల్లంపల్లి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్:** అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఉద్దేశించి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర సహాయకార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ కంటి తుడుపు చర్యలాగే ఉందని, రాష్ట్రంలోని ఏ రంగాలకు కూడా సరైన బడ్జెట్ను కేటాయించలేదని, ముఖ్యంగా విద్యారంగానికి 7.57 మాత్రమే కేటాయించడం చాలా బాధాకరమని, విద్య,వైద్య రంగాలలో మన రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతామని, అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు తలెత్తి చూచే విధంగా చేస్తానని చెప్పిన రేవంత్ సర్కార్ బడ్జెట్ విషయంలో పూర్తిగా విఫలమైందని, ఎన్నికల మేనిఫెస్టోలోని హామీని నెరవేర్చే విధంగా బడ్జెట్ రూపొందించలేదని, విద్యా వైద్య రంగాలకు మొదటి ప్రధాన్యత ఇస్తానన్న రేవంత్ ప్రభుత్వం అందాల ఆస్కార్ పోటీలపైన చూపించే శ్రద్ధ విద్యారంగం పైన చూపడం లేదని,విద్యరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యకు వత్తాసు పలుకుతుందని,ప్రభుత్వం ఏర్పడి దాదాపు15 నెలలు అవుతున్న ప్రజలు,విద్యార్థి సంఘాలు విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను పటిష్ట పరచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను, పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతులు కల్పించాలని గగ్గోలు పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకుండా విద్యాశాఖను తన గుప్పిట్లో ఉంచుకోవడం చాలా సిగ్గుచేటని, వెంటనే విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలని, తక్షణమే ప్రభుత్వం బడ్జెట్ సవరించి విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేస్తుందని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు.



# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

**- నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతన్నల సేవలో నిమగ్నమవ్వాలి - ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.గురువారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా పథకం కింద 4 ఎకరాల వరకు భూమి గల రైతు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయనీ, త్వరలో మిగితా రైతులకు సైతం అందజేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి పెద్దపీట వేయాలని సూచించారు.రైతు లేనిదే దేశం లేదని,ఆ రైతన్నలను కాపాడాల్సిన మనందరి బాధ్యతని,సదా రైతుల సేవలో నిమగ్నమవ్వాలని పిలుపు ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు, అధికారులు, జిల్లా ఆర్టీఐ సభ్యులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మన్లు, దయానంద్, నిమ్మల రమేష్, అంకం రాజేందర్, రాజుర సత్యం, తోట సత్యం, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, డైరెక్టర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు త్రాగు నీరు అందించడం అభినందనీయం

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచిత చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.గురువారం పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వెంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.పట్టణ వాసుల దాహార్తిని తీర్చాలనే మంచి ఉద్దేశంతో చలి వేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రజలు చలి వేంద్రాన్నీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ,మున్సిపల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశానికి హాజరయ్యారు.ముందుగా వైద్య సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు.ప్రవేటు ఆసుపత్రులకు ధీటుగా అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. మరి కొద్ది రోజుల్లో ఎక్స్రే యంత్రం అందుబాటులో వస్తుందని తెలిపారు.అనంతరం ఆసుపత్రిని తనిఖీ చేశారు.మందులను పరిశీలించారు. తదనంతరం రోగులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు.వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు తగిన మోతాదులో నీరు త్రాగుతూ ఉండాలని అన్నారు. వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ వంశీ,మున్సిపల్ కమిషనర్ కృష్ణ, డాక్టర్ స్వర్ణ రెడ్డి ,తహసిల్దార్ సుజాత రెడ్డీ, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బుట్టాపూర్ రేవోజిపేట గ్రామ పంచాయతీలను తనిఖీ

# చేసిన డీపీవో

**దస్తూరాబాద్, సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని బుట్టాపూర్, రేవోజిపేట గ్రామపంచాయతీలని గురువారం జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్,రవీందర్లకి పలు సూచనలు చేశారు.అనంతరం గ్రామంలోని నర్సరి, సేగ్రిగేషన్ షెడ్డు, క్రిమిటోరియన్, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు.వేసవిలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. అయన వెంట ఎంపీవో రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు



### రేండ్లగూడ పశువుల వారసంత

# వేలం నాలుగు లక్షల 9 వేలు

**జన్నారం, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం రేండ్లగూడ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పశువుల వారసంత వేలంలో నాలుగు లక్షల తొమ్మిది వేలకు దేవునిగూడాకు చెందిన కొంతం సత్తయ్య పాట పాడి



దక్కించుకున్నారు. ఈ వేలంలో మండలంలోని ఇతర ప్రాంతాలకు చెందిన వారు సైతం పాల్గొన్నారు. పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీకాంత్, మండల ఇన్చార్జి పంచాయతీ అధికారి జలంధర్, గ్రామ కార్యదర్శి లకావత్ శ్రీనివాస్, పొనకల్ సహకార సంఘం చైర్మన్ అల్లం రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### పొనకల్ దినసంత

# వేలం మూడు లక్షల 95 వేలు

**జన్నారం, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం పొనకల్ దినసంతా, వారసంత వేలాన్ని గురువారం పొనకల్ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఉమర్ షరీఫ్, కార్యదర్శి రేగొండి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్ ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వారసంత వేలం నిర్వహించగా



అప్ సెట్ ప్రైస్ రాకపోవడంతో మళ్లీ ఈ నెల 22 కు వాయిదా వేశారు. అనంతరం దినసంత వేలాన్ని నిర్వహించగా బోయిని రాజన్న అనే వ్యక్తి మూడు లక్షల 95 వేలకు పాట పాడి దక్కించుకున్నారు. రాజన్నను అధికారులు శాలువా కప్పి సన్మానించారు. మళ్లీ 22న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు డిపాజిట్ తీసుకొని వెనువెంటనే వేలం పాట ప్రారంభించడం జరుగుతుందని కార్యదర్శి రేగొండి రాహుల్ తెలిపారు.

### ఈనెల 23న మంచిర్యాలలో
### ఉమ్మడి జిల్లా ఉమ్మడి జిల్లా రెవెన్యూ ఉద్యోగుల

# ఆతీయ సమ్మేళనాలు

**జన్నారం, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్ :**
ఈనెల 23న మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మార్వో కార్యాలయంలో 2025 కు సంబంధించిన క్యాలెండర్, డైరీలను ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నుంచి రెవెన్యూ ఉద్యోగులంతా అధిక సంఖ్యలో పాల్గొని సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భానుచందర్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలం పోచయ్య, ప్రధాన కార్యదర్శి ప్రహల్లాద్, డివిజన్ అధ్యక్షులు సంజీవ్ కుమారులు పాల్గొన్నారు.



ఎన్నికల సంఘం నిబంధనల పై

# రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ సూర్య మేజర్ న్యూస్**

రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం



కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సంబంధించిన అన్ని నియమాలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లుగా నియమించుకోవాలని, ఏజెంట్ల బాధ్యతలు, హక్కులను తెలియజేయాలని సూచించారు. ఫారం 6, 7,8లకి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందన్నారు. ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దుకునే అవకాశం కల్పించడం జరిగిందని, ఓటర్లు తమ పేరు, చిరునామా, తదితర వివరాలు సవరించుకుకోవాలనుకుంటే తహసిల్దార్, మున్సిపల్, ఆర్డీఓ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను ఇవ్వవచ్చునన్నారు. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకే ఓటరు ఇతర చోట్ల ఓటు హక్కు ఉన్న, నకిలీ ఓటర్ల ఏరివేత ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం తీసుకునే చర్యల్లో రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, బిజెపి, టిడిపి, వైఎస్సార్ సిపి, ఎంఐఎం ఆమ్ ఆద్మీ పార్టీల ప్రతినిధులు కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, రమేష్, నరేష్, మజార్, షేక్ హైదర్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి.

**నిర్మల్ మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్‌లో మాల సంఘం నాయకులు అని చెప్పుకుంటూ ఎస్సీ వర్గీకరణ బిల్లులో మాల లకు అన్యాయం జరుగుతున్నా మాట్లాడని కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ పార్టీ మాల నాయకుల దిష్టి బొమ్మ దహన కార్యక్రమం ఆర్డీఓ ఆఫీస్ ముందర జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ లు కుంటోళ్ల వెంకటస్వామి, బత్తుల రంజిత్ కుమార్, కో కన్వీనర్ లు బొడ్డు లక్ష్మణ్, ఈ పురుషోత్తం, ఆకుల రమేష్, పుష్పూరు సతీష్, గోలి గంగాధర్, కురాన్ పేట్ గంగాధర్, కొంతం శ్రీనివాస్, దొడ సత్యనారాయణ,పులి అశోక్,సరుగు సాయన్న, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత, జౌళి సాంకేతిక డిప్లొమా కోర్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

### - చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు కె. విద్యాసాగర్

**ఆసిఫాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో నూతనంగా మంజూరు కాబడిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ-హైదరాబాద్ నందు 2025-26 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరానికి గాను కేటాయించిన 60 సీట్లకు చేనేత- జౌళి సాంకేతిక డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు కె. విద్యాసాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 సంవత్సరముల కోర్సు వ్యవధిలో 6 సెమిస్టర్లు ఉంటాయని, కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి / తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, జూలై 1, 2025 నాటికి బి. సి./ జనరల్ కేటగిరీలకు 23 సంవత్సరాల వయసు, షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్ తెగల వరికి 25 సంవత్సరాల వయసు వరకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారం లోగా హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9030079242 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

**దస్తురాబాద్ మార్చ్ 20 ,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గ్రామపంచాయతీలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు మండల ప్రజా పరిషత్



కార్యాలయంలో ఎంపీడీవో రమేష్, తహసిల్దార్ సర్ఫరాజ్ నవాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డిపిఓ శ్రీనివాస్ సూచించారు. ఈ సమావేశంలో ఈజీఎస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించి వేసవికాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిపిఓ సూచించారు. నర్సరీలలో జర్మినేషన్ వచ్చేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు . ఈజీఎస్ పనులలో ఉపాధి హామీ కూలీలను పెంచాలని ఏపీఓ రవిప్రసాద్ టెక్నికల్ అసిస్టెంట్ గోవింద్ మధు లకు సూచించారు. 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం నియమించబడిన దేవునిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎంపీడీవో తాసిల్దారులకు సూచించారు. ఇందులో సూపరిండెంట్ గోపాల్ కిషన్, జూనియర్ అసిస్టెంట్లు నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**రామకృష్ణాపూర్, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్.**

తమతో పాటు స్థానిక సివి రామన్ పాఠశాలలో 2004-05 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన రెడ్డి రాజుల తిరుపతి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవలే మరణించడం జరిగింది, గురువారం దశ దిన కర్మ సందర్భంగా తోటి స్నేహితులు మిత్రుని కుటుంబాన్ని పరామర్శించి,21 వేల రూ ఆర్థిక సహాయాన్ని స్నేహితుని కుటుంబానికి అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో 10వ తరగతి స్నేహితుల బృందం పాల్గొన్నారు.



అసెంబ్లీలో బీసీ,ఎస్సి,బిల్లుల ఆమోదం

# అభినందనీయం:మార్త సత్యనారాయణ

**కాగజ్‌నగర్ , సూర్య మేజర్ న్యూస్**



కాగ జ్ నగర్ పట్టణంలో గురువారం వయో వృద్ధులు మాట్లాడుతూ బిసిలకు స్థానిక సంస్థలు,విద్య,ఉద్యోగ రంగాలలో 42% శాతం రిజర్వేషన్లు,ఎస్సి వర్గీకరణలకు సంబంధించిన బిల్లులు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించ బడడము అభినందనీయ మని సహకరించిన ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపిన సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పురుషోత్తం, రామయ్య, మురారి,యు. నారాయణ పాల్గొన్నారు.

ముగిసిన బార్ అసోసియేషన్

# ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

**ఖానాపూర్ , సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ గురువారం ముగిసింది. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఎం.సురేష్ కుమార్, మట్టేరి శేఖర్, జి. కిశోర్ కుమార్‌లు జనరల్ సెక్రెటరీ కి పి.రాజలింగం, ఎం.వెంకట్ నర్సయ్య, ట్రెజరర్ కి పి.రాజు, జాయింట్ సెక్రెటరీ కి పీలి కమలాకర్, లైబ్రరీ సెక్రెటరీకి టి సురేందర్‌లు నామినేషన్‌లు దాఖలు చేశారని బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి నామినేషన్‌ల పరిశీలన 21న,22 నామినేషన్ల ఉపసంహరణ,బార్ అసోసియేషన్ ఎన్నికలు 27వ తేదీన నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు కమోజీ వేణుగోపాల్, షబ్బీర్ పాషాలు తెలిపారు.



## రోడ్డు ప్రమాదాల పై ఆటో డ్రైవర్లకు అవగాహన

**గుడిహత్నూర్ మార్చి 20 మేజర్ సూర్య న్యూస్ :**

గుడిహత్నూర్ మండల కేంద్రంలో తరచు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో దానికి గాను ఎస్.ఐ మహేందర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్



యూనియన్ అందరికి ఆటోలో పరిమితికి మించి పాసెంజర్లను తీస్కొని ప్రయాణం చేయొద్దు అని, రోడ్డు రవాణ శాఖ నియమాలు పాటించాలని ఎస్.ఐ మహేందర్ కోరడం జరిగింది.

# పారదర్శకంగా క్వార్టర్ ల కేటాయింపు

### - ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు.

**బెల్లంపల్లి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి ఉద్యోగులకు నివాస క్వార్టర్ ల కేటాయింపు కోసం నిర్వహించే కౌన్సెలింగ్ పారదర్శకంగా సాగుతుందని బెల్లంపల్లి ఏరియా ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు అన్నారు. గురువారం రోజున గోలేటి లోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉద్యోగులకు నివాస క్వార్టర్ ల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓ టు జిఎం రాజమల్లు మాట్లాడుతూ కౌన్సెలింగ్ ద్వారా కేటాయించిన క్వార్టర్ లను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యోగులకు కేటాటించిన నివాస క్వార్టర్ లను ఇతరులకు అద్దెకు ఇచినట్లు యాజమాన్యం దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యోగుల నివాస సముదాయాల వద్ద యాజమాన్యం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఈఈ (సివిల్) రాజేంద్రప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి ఎం. శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ సాయి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి,మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చుంచు శంకర్ వర్మ మాదిగ**

**శ్రీరాంపూర్, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్:**
సిసిసి టౌన్ షిప్‌లో ఎమ్మార్పీఎస్ సంబరాలలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చుంచు శంకర్ వర్మ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల అలుపెరుగని పోరాటంలో భాగంగా 11 మంది అమరులైన వారి ప్రాణత్యాగాల ఫలితంగానే ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం మందకృష్ణ మాదిగ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గత సంవత్సరం ఆగస్టు నెలలో ఒకటో తారీఖున సుప్రీంకోర్టు రాష్ట్రాలకు ఏబిసిడి వర్గీకరణ చేసుకునే హక్కును కల్పించిన సందర్భంగా అదే రోజు తెలంగాణలో అసెంబ్లీ సమావేశం జరుగుతున్న సందర్భంలో స్క్రోలింగ్ ను చూసి ముఖ్యమంత్రి దేశంలోనే మొట్టమొదటిగా నేనే వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చినాడు ఆ మాటకు కట్టుబడి నిన్న అసెంబ్లీలో ఏబిసిడి వర్గీకరణ తీర్మానం చేసినటువంటి ముఖ్యమంత్రికి 59 ఉపకులాల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మంత్రి సీతక్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వడ్లూరి లక్ష్మణ్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు లకు ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న నాయకులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గద్దల బాలయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు నక్క అంజయ్య, కోన లింగయ్య, ఎంఏఎఫ్ నాయకులు మోతే పోశయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు గుడిసెల దశరథం, అంబేద్కర్ సంఘం నాయకులు ఇరికిల్లా పురుషోత్తం, ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క తిలక్, కోప్పర్తి రాజా, అట్కపురం రాయలింగు, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు గోడిశాల రాజు, అవును రాజ్యం, సింహాచలం రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**సోన్, మార్చ్ 20, సూర్య మేజర్ న్యూస్.**
నిర్మల్ జిల్లా సోన్ మండలంలోని సిద్దుల కుంట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు పరీక్ష ప్యాడులు , పెన్నులు ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు.వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు పాటలపై నృత్యాలు చేసి అలరింప జేశారు. ముందుగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు తమ తమ సందేశాలు తెలియజేశారు.ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలని మంచి మార్కులు సాధించాలని తెలిపారు. గ్రామానికి చెందిన సురకంటి మధుసూదన్ రెడ్డి



పరీక్ష సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కడారి దశరథ్, చంద్రశేఖర్ రావు,టి.నరెందర్,బి. నరేందర్,భూమా రెడ్డి, ముర్తూజాఖాన్, సురేఖ, పాఠశాల కమిటీ చైర్మన్ రేఖ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.వ్యాఖ్యాతలుగా సానియా ఖానం,ప్రవళిక విద్యార్థులు వ్యవహరించారు.

# డిగ్రీ అడ్మిషన్ల కొరకు కరపత్రాల పంపిణీ

**- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.**

**- ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపు.**

**బెల్లంపల్లి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద కళాశాల డిగ్రీ అడ్మిషన్ల కరపత్రాలను పంపిణీ చేశారు. 2025-2026 విద్యా సంవత్సరానికి గాను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు చేరేలా వాళ్లను స్ఫూర్తి వంతం చేసేందుకు గాను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల విశేషాలతో కూడిన కరపత్రాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన రూపొందించారు. వీటిని గురువారం ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న బెల్లంపల్లి, కాసిపేట, మందమర్రి, రెబ్బెన, తిర్యాని, దహెగాం, తదితర పరీక్ష కేంద్రాల వద్ద ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు అందజేశారు. ఇందుకుగాను కళాశాల అధ్యాపకులు బృందాలుగా ఆయాచోట్లకు తరలి వెళ్లారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల విశేషాలను వివరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఉన్నత డిగ్రీ విద్య అవకాశాన్ని ఉచితంగా పొందాలని సూచించారు. న్యాక్ గ్రేడ్ వంటి విశిష్టతలు కలిగిన బెల్లంపల్లి ప్రభుత్వ మరియు పీజీ కళాశాల బెల్లంపల్లి పరిసర ప్రాంత పేద విద్యార్థులకు ఉత్తమమైన ఉన్నత విద్యను అందిస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులై ఉన్నత భవిష్యత్తు కోసం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో చేరాలని పిలుపునిచ్చారు.

## జెత్వన్ బుద్ధ విహార్‌లో మహాడ్ సత్యాగ్రహ దినోత్సవం

**వాంకిడి మార్చి 20,సూర్య మేజర్ న్యూస్**
వాంకిడి మండల కేంద్రంలోని జెత్వన్ బుద్ధ విహార్ ప్రాంగణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాడ్ సత్యాగ్రహ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఉప్రే జయరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప్రే జయరాం మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 మార్చి 20న మహాడ్ చెరువు వద్ద సత్యాగ్రహాన్ని చేపట్టి, నిమ్న వర్గాల ప్రజలకు మానవ హక్కులు కల్పించేందుకు ఉద్యమించారని అన్నారు. కుల వివక్షను అంతమొందించడానికి, సమాజ పునర్నిర్మాణం కోసం, భూస్వామ్య అసమానతలతో కూడిన పాత వ్యవస్థను తొలగించి, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే మూలసిద్ధాంతాల ఆధారంగా నూతన సమాజ నిర్మాణానికి మహాడ్ సత్యాగ్రహ పోరాటం ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ అధ్యక్షులు విలాస్ ఖోబ్రగడే, శ్రమినెర్ల పాండు జాడే, వినేష్ భీంరావు, ప్రతాప్, సందీప్ ఉప్రే, ప్రకాష్, శ్యాంరావు, రాజేశ్వర్, ప్రశాంత్, స్వాగత్, నాగ్సెన్, డీలజి, రమేష్ జాడే, దీపక్, దిలీప్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**మందమర్రి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి పట్టణంలోని ఎమ్మెల్యే కాలనీ ప్రాంతానికి చెందిన అల్లాకొండ కుమార్ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. కుమార్ కు భార్య కళ ఇద్దరు పిల్లలు తల్లిదండ్రులు ఉన్నారు. కుమార్ మరణించడంతో వారి కుటుంబం పరిస్థితులు దయనీయకంగా మారాయి, వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో ఉందని తెలుసుకొని ఆ కుటుంబానికి ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు వారి కుటుంబానికి అందజేసి మానవీయతను చేతల్లో చూపించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు కాంపాటి మురళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా మానవత్వంతో ఇలాంటి వారికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలని వారు కోరారు. ఇప్పటివరకు దాతల సహకారంతో ఎంతోమంది నిరుపేదలకు విద్యార్థులకు అనారోగ్యంతో బాధపడే వారికి ఎండాకాలంలో చలివేంద్రం అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఆదరించు సేవా సమితికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఋణపడి ఉంటామని, వారు సకల ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవున్ని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి, వరద రాబర్ట్, శ్రీపతి రమేష్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల మండిపాటు

**- గతం మర్చిపోవద్దని హితవు.**

**బోథ్, మార్చ్ 20,సూర్య మేజర్ న్యూస్ :** బోథ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వాహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాజకీయ పబ్బం గడుపుకోవడానికి తమ నాయకుల మన్ననలు పొందడానికి బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ నోటికొచ్చినట్టు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల పై ఇష్టరీతిన విమర్శలు చేయడం సిగ్గు చేటని అన్నారు. మాజీ ఎంపీపీ తీరుపై బోథ్ కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. గతం మర్చిపోయిన వారికీ భవిష్యత్తు ఉండదని నేడు పత్రికలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంటూ రాసుకుంటున్నాడంటే అతనికి బిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని ఈ రోజు ఆయన వేసుకున్న బట్టలు, ఆయన కట్టుకున్న ఇల్లు, తిరుగుతున్న కార్లు కాంగ్రెస్ పార్టీ బిక్ష అని అలాంటిది, ఈ రోజు తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ప్రజలను పాత్రికేయులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరించడం ఆయన విజ్ఞత కే వదిలేస్తున్నామన్నారు.రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులకు డిపాజిట్ రాదంటూ వాక్యాలు చేయడం కాదు, దమ్ముంటే ఎక్కడ నుండి పోటీ చేస్తారో చెప్పాలని ఎవరికీ డిపాజిట్ రాదో చూయిస్తామని సవాల్ విసిరారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెనకబడిన ప్రాంతం అయిన బోథ్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూ ఇష్టరీతినా వ్యవహారిస్తే ప్రజలే తగిన బుద్ది చెప్తారని అన్నారు.కాంగ్రెస్ నాయకుల నాలుకలు కోస్తామన్నా తుల శ్రీనివాస్ దమ్ముంటే బోథ్ బస్టాండ్ కి రావాలని ప్రజలే తన వీపు పగలగొడతారని అన్నారు.ఇప్పటికైనా తన గతాన్ని గుర్తుంచుకొని కాంగ్రెస్ పార్టీ, పార్టీ కార్యకర్తలు తనకు చేసింది తెలుసుకొని,మాట్లాడాలని ఇంకోసారి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల జోలికి రాకుండా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు యాదవ్, అధికార ప్రతినిధి చంటి, షేక్, పోతన్న, పోశెట్టి, భోజన్న,అరుణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**రామకృష్ణాపూర్, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్.**



క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ క్రాస్ రోడ్ వద్ద గురువారం మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు హాజరై చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది, వీరితోపాటు 7 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పొలం సత్యం,9 వ వార్డు మాజీ కౌన్సిలర్ తిరుపతి, మనం ఫౌండేషన్ అధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షులు శివ ఇందులో పాల్గొన్నారు, అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. గత 5 సంవత్సరాల నుంచి చలి వేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎండ తీవ్రతకు బాధపడుతున్న వారికి దాహార్తిని తీర్చుతున్నందుకు మనం ఫౌండేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులని శాలువతో సన్మానించి ప్రతి ఒక్కరు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని అని అన్నారు.

**అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధికి**

# దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను జిల్లాలోని ఎస్.సి. విద్యార్థినీ, విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం కోసం అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్య నిధి (స్ప్రింగ్ సీజన్ కొరకు) క్రింద ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ఏదేని 4 సం. డిగ్రీ చదివిన / చివరి సం. చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎస్.సి, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువుల కొరకు అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా తదితర దేశాలలో ఉన్నత చదువులు చదివేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మే 19వ తేదీ లోగా ఆన్లైన్లో https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు

## - బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**మందమర్రి, మార్చి 20, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి సర్కిల్ పరిధిలోని 363 జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను (బ్లాక్ స్పాట్) గుర్తించి, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో అధికంగా





రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లను) మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్సై ఎస్ రాజశేఖర్, రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ లతో కలిసి గురువారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగా వాహనాల వేగాన్ని తగ్గించేందుకు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, మూలమలుపుల వద్ద రేడియం స్టిక్కర్లు, సూచిక బోర్డులను, కీలకమైన కూడళ్ల వద్ద లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా జాతీయ రహదారి సమీపంలోని గ్రామాల ప్రజలు నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే రోడ్డు దాటాలని, రైతులు వారి యొక్క పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని ఆయన సూచించారు. రాత్రి సమయాల్లో రోడ్లపై వాహనాలు నిల్పవద్దని ఏదైనా సమస్య వచ్చి వాహనాలు నిలిచిపోతే వెంటనే పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

### పెరుగుతున్న పని భారంతో

# అస్వస్థకు గురైన గని కార్మికుడు

## - పరామర్శించిన ఐఎన్టీయూసీ నాయకులు

**మందమర్రి, మార్చి20, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలోని కాసిపేట-1 గని అధికారులు అధిక పని భారం మోపడంతో అస్వస్థతకు గురైన కార్మికుడు శశికాంత్ ను రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ లు గురువారం ఏరియా ఆసుపత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాసిపేట 1 గని అధికారులు కార్మికులపై అధిక పనిబారం మోపుతుండడంతో వారు తీవ్ర అస్వస్థకు గురై ప్రమాదాలకు గురవుతున్న



సంఘటనలు గనిలో చోటు చేసుకుంటున్నాయని, అందుకు ఉదాహరణగా శశికాంత్ అస్వస్థతనే చెప్పవచ్చని స్పష్టం చేశారు.రూపు సైసర్ శశికాంత్ ను ఫ్రీ షిఫ్ట్ విధులకు రమ్మని పిలిచిన గని అధికారులు ఉదయం 5 నుండి సాయంత్రం 3 గంటల వరకు పని భారం మోపుతూ వారి ఆకలి దప్పికలకు గని అధికారులు ఏర్పాట్లు చేయక, కనీసం తినడానికి బిస్కెట్లు కూడా ఇవ్వలేకపోవడం వలన కార్మికుడు తీవ్ర అస్వస్థకు గురై ఆర్కేపి ఏరియా ఆసుపత్రిలో చేరడం జరిగిందని తెలిపారు. డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వర్లు బెదిరింపులు, వేధింపులు తీవ్రం కావడంతో అనేక మంది కార్మికులు మానసిక వేదనకు గురవుతున్నారని, వ్యక్తిగతంగా టార్చర్ చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ప్రశ్నించిన వారిపై చార్జిషీట్, సస్పెన్షన్, షిఫ్ట్ మార్పులు, వార్నింగ్ లెటర్ల పేరిట వేధింపులకు పాల్పడుతున్నాడని గని కార్మికులు వారికి చెబుతున్నట్లు వారు తెలిపారు. శశికాంత్ కు సహాయకులుగా శిక్షణ పొందిన వారిని కాకుండా వేరే వారిని కేటాయించడంతో పనిభారం మొత్తం శశికాంత్ పై పడి ఈ పరిస్థితి నెలకొన్నదని, అట్టి పనికి తగు శిక్షణ గల కార్మికులను కేటాయించాలని ప్రాధాయపడినప్పటికీ పెడచెవినబెట్టి తన ఇష్టానుసారంగా తను చెప్పిన వారితోనే పని చేసుకోవాలని హుకుం జారీ చేయడంతో ఈ పరిస్థితి వచ్చిందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఈ సంఘటన కారణమైన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## వరి,మొక్కజొన్న పంటలు పరిశీలన

**మంచిర్యాల (కాసిపేట), మార్చి 20, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని కోమటిచేను గ్రామంలోని వరి, మొక్కజొన్న పంటలను గురువారం మండల వ్యవసాయాధికారి చల్లా ప్రభాకర్ పరిశీలించారు. వరి పంట ప్రస్తుతం పొట్ట దశ నుండి ఈనిక దశలో



ఉంది కనుక అక్కడక్కడ కాండాం తొలిచే పురుగు పడుతుందని దీని నివారణకు గాను క్లోరాన్ట్రినిలిప్రోల్ 60 మి. లీ. లేదా ఐసోసైక్లోసెరమ్ 18% ఎస్ సి 120 మి. లీ. నీ 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాన్ని అడ్డుకున్న ఐసిడీఎస్ అధికారులు

**నేరడిగొండ మార్చి 20. సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని బొందిడి గ్రామంలో బాల్య వివా హాన్ని అడ్డుకున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల తెలిపారు. మండలంలోని బొందిడి గ్రామంలో 11వ తరగతి చదువుతున్న17 సంవత్సరాల అమ్మాయి పెళ్లి కుదిరిందని తెలుసుకున్న అంగన్వాడి సూపర్వైజర్ మంజుల డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ వారి సహంతో బాల్య వివాహాన్ని చేయకుండా అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలను ఎవరైన చేస్తున్నట్లు తెలిస్తే అధికారులకు తెలుపాలని అన్నారు.

## శ్రీ సంత్ బాల బ్రహ్మచారి మహా తపస్వి విశ్వ బంజారా ధర్మ కుల గురు డాక్టర్. రామారావు సేవా లాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ

**ఆసిఫాబాదు (జైనూర్ )మార్చ్ 20 సూర్య మేజర్ న్యూస్**

జైనూర్ మండలం కిషన్ నాయక్ తండా శ్రీ సంత్ బాల బ్రహ్మచారి మహా తపస్వి విశ్వ బంజారా ధర్మ కుల గురు డాక్టర్. రామారావు సేవా లాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ మహోత్సవం ఉదయం దీక్ష గురువు ప్రేమ్ సింగ్ కిషన్ నాయక్ తండాలో శుభ హస్తములతో విగ్రహ భూమి పూజా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని గోర్ బంజారా ప్రజలు అభివృద్ధి చెందాలన్నారు. నేటి బాలలే రేపటి బంజారా ధర్మ ప్రచార రక్షకులు అని, చేస్తూ, జాతి బిడ్డలందరు ఆధ్యాత్మికత, క్రీడలతో పాటు చదువులో కూడా ముందుండాలన్నారు. ప్రజలు ఆధ్యాత్మిక భావనతో సుభిక్షంగా ఉంటేనే తండా గ్రామాలకు మంచి జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని,ప్రతి లంబాడి తండాలలో సేవాలాల్




మహారాజ్,రామారావు బాపూ, జగజ్జనని జగదంబా మాత మందిరాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. అప్పుడే తండాలలో అన్ని మంచి జరుగుతాయని హితోపదేశం చేశారు. సేవాలాల్ మహారాజ్, రామారావు బాపూ ఆశీస్సులు కరుణ గోర్ బంజారాలపై ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో పవార్ మహదు నాయక్ ఆడే శంకర్ కారోబారి రాథోడ్ మోహన్ దావ్ రాథోడ్ బద్రు పటేల్ రాథోడ్ తిరుపతి తిరుమల మానకరి జాదవ్ కనీరామ్ గేరియా జాదవ్ నర్సింగ్ నాయక్ రాథోడ్ నరహరి మాజీ సర్పంచ్ దేవీదాస్ పరశురాం దస్సు రామ్ రావుజి లక్ష్మిమన్ బలిరాం రతన్ గణేష్ తిరుపతి పండిత్ ప్రకాష్ విష్ణు గ్రామ సేవాలాల్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల పై

# ఆటో డ్రైవర్లకు అవగాహన

**గుడిహత్నూర్ మార్చి 20 మేజర్ సూర్య న్యూస్ :**

గుడిహత్నూర్ మండల కేంద్రంలో తరచు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో దానికి గాను ఎస్.ఐ మహేందర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ యూనియన్ అందరికి ఆటోలో పరిమితికి మించి పాసెంజర్లను తీస్కొని ప్రయాణం చేయొద్దు అని రోడ్డు రవాణ శాఖ నియమాలు పాటించాలని ఎస్.ఐ మహేందర్ కోరడం జరిగింది.

### భీమిని వార సంతలో

# కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

**భీమిని,మార్చి20,సూర్య మేజర్ న్యూస్ :**

భీమిని మండల కేంద్రంలో ప్రతి గురువారం వార సంతలో శ్రీరామ



సేవా సమితి మరియు భీమిని మాజీ ఎంపీపీ శ్రీమతి, పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఈ రోజుతో 123వ వారానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో భీమిని మాజీ ఎంపీపీ రాజేశ్వరి, శ్రీరామ సేవా సమితి అధ్యక్షులు పోతురాజుల లక్ష్మణ్, సుతిక్షన్, వైష్ణవి, కొరాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలి బాయి హమ్ము నాయక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్ష సామగ్రి పంపిణీ

**నేరడిగొండ మార్చ్ 20 సూర్య మేజర్ న్యూస్.**

నేరడిగొండ మండలంలోని కేజీబీవీ పాఠశాలలోని పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు గురువారం పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్,పెన్నులు ని ముత్యాలి బాయి హమ్ము నాయక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు ఆడే నూర్ సింగ్ పంపిణీ చేశారు.

